విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 25, మార్చి 2024 8పేజీలు

కరపత్రాలు, పోస్టర్లపై లెక్కలు చూపాల్సిందే : రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్

విశాలాంధ్ర– తిరుపతి : ఎన్నికలకు సంబంధించి ముద్రించే కరపత్రాలు, పోస్టర్లపై లెక్కలు పక్కగా చూపాల్సిందేనని ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులకు తిరుపతి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆదివారం తిరుపతి నగరంలోని ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో రిటర్నింగ్ ఆఫీసర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదితి సింగ్ ఐఏఎస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారాలకు సంబంధించిన ఎలాంటి విషయాన్ని అయిన ముద్రించేటప్పుడు ఎవరి కోసం, ఎన్ని పేపర్లు ముద్రిస్తున్నాము అనే వివరాలను ఖచ్చితంగ నమోదు చేయాలని, నమోదు చేసిన వివరాలను తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వారికి, అదేవిధంగా తిరుపతి నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ వారి

2

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న

బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించండి :ఏఐటియుసి

విశాలాంధ్ర – వరదయ్యపాలెం : ఏఐటియుసి సత్యవేడు నియోజకవర్గం ఆఫీస్ బేరర్స్ సమావేశం వరదయ్యపాలెంలో అన్నాదొరై గారి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని రాజ్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డిలు హాజరయ్యారు. సత్యవేడు నియోజకవర్గంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఈ సమావేశంలో చర్చించడం జరిగింది కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను దానిని తూచా తప్పకుండా అమలు చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం జనసేన పార్టీలను ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ల ను తీసుకురావడం జరిగిందని ఈ లేబర్ కోడ్ ల వల్ల కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారుతున్నారని సమ్మె చేసే హక్కును సంఘం పెట్టుకునే హక్కును కార్మిక వర్గం కోల్పోతుందని కార్మిక శాఖను నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు లాభసాటిగా ఉండే విధానాలు చేస్తున్నారని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమ్మి వేస్తోందని విభజన హామీలను సాధించలేక కేంద్ర ప్రభుత్వాన్ని పల్లెత్తు మాట మాట్లాడలేని పిరికి పంద ప్రభుత్వంల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మారిందని గత ఎన్నికల్లో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అవినీతి సొమ్మును రా బట్టి ప్రతి అకౌంట్లో 15 లక్షల రూపాయల డబ్బులు వేస్తామని వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తామని కార్మిక వర్గానికి పేద ప్రజానీకానికి మధ్యతరగతి వర్గానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీని కూడా ప్రభుత్వం అమలుపరచ లేకుండా పోయిందని తీవ్రంగా విమర్శించారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కార్మిక వ్యతిరేకి రైతాంగ ద్రోహి వ్యవసాయ కార్మికులను ఉపాధి హామీ కార్మికులను నిలువునా ముంచిన బిజెపి ప్రభుత్వాన్ని దానికి మద్దతుగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలను ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అందుకు ఏఐటీయూసీ యూనియన్ల వారీగా జనరల్ బాడీ సమావేశాలను జరిపి బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వివరించి కార్మిక వర్గాన్ని చైతన్య పరిచే పనిని తీసుకొందని అందులో భాగంగానే నేడు సత్యవేడు నియోజకవర్గంలో ప్రధానంగా సెజ్ ప్రాంతంలో వేలాదిమంది పనిచేస్తున్న కార్మికులలో చైతన్య పరిచయం కోసం కరపత్రాల ద్వారా బుక్లెట్ ద్వారా ప్రచారానికి శ్రీకారం చుడుతోందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు అన్నాదురై చంద్రబాబులు ఆఫీస్ బేరర్స్ చంద్ర వాణి కోటి మేస్త్రి నాగార్జున తదితరులు పాల్గొన్నారు

ఖద్దరు వెనుక కన్నీటి తడి

రాజకీయం మోజులో జీవితాలు అతలాకుతలం

హారతి కర్పూరంలా కరుగుతున్న ఆస్తులు

విశాలాంధ్ర–తొట్టంబేడు : స్టార్చ్ వేసిన తెల్లటి ఖద్దరు చొక్కా... కాళ్లకు ఖరీదైన బూట్లు... తిరగడానికి దొడ్డు పయ్యల కారు... వెంట నలుగురు అనుచరులు... జేబులో చిల్లిగవ్వ లేకున్నా పొలిటికల్ లీడర్లు ఇవన్నీ మెయింటైన్ చేయాల్సిందే...! ఎక్కడ చిన్న తేడా వచ్చినా సొంత పార్టీతో పాటు ప్రత్యర్థి పార్టీల నాయకుల ముందు చులకన అవుతామన్న భయం. అందుకే అప్పులు చేసైనా... ఆస్తులు అమ్మైనా సరే దర్పం ప్రదర్శిస్తుంటారు. అడ్డగోలు ఖర్చులతో అప్పులు కుప్పలై, ఆస్తులు హారతి కర్పూరంలా కరిగిపోయి ఎంతో మంది నాయకులు రాజకీయాల నుంచి కనుమరుగవుతున్నారు. మరికొందరు అప్పులు తీర్చే మార్గం లేక... భవిష్యత్తు బలి చేసుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ చోటు చేసుకున్న సంఘటనల నేపథ్యంలో 'విశాలాంధ్ర' ప్రత్యేక కథనం. రాజకీయం మోజు ఎన్నో జీవితాలను అతలాకుతలం చేస్తోంది. పదవులు రాని వాళ్లే కాదు... పదవులు అనుభవిస్తున్న వారూ ఇబ్బందుల్లో ఉన్నారు. హొదా, దర్పం కోసం స్థాయికి మించి ఖర్చులు పెడుతున్నారు. గ్రామ, పట్టణ, మండల, నియోజక వర్గ స్థాయి నాయకులు ఆఖరుకు జిల్లా స్థాయికి ఎదిగిన వాళ్లు సైతం చేస్తున్న ఖర్చులు గుదిబండగా మారుతున్నాయి. సర్పంచ్, కౌన్సిలర్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, సహకార సంఘాల చైర్మన్ లాంటి పదవులతో పాటు చోటామోటా నామినేటెడ్ పదవులు దక్కించుకున్న వారు తాము సంపాదించేది ఏమోగానీ... అడ్డగోలు ఖర్చులతో రోడ్డున పడుతున్నారు. రాజకీయాల్లో రాణించేది కొందరే. కానీ అందరూ ఆశలు పెట్టుకుంటారు. పదవుల మీద వ్యామోహంతో ఎన్నికల్లో తలపడి రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. అయితే ఎన్నికల్లో ఓడిన వాళ్లే కాదు గెలిచిన వాళ్లు కూడా సంతోషంగా లేరని వాళ్ల ఆర్థిక స్థితిని చూస్తే స్పష్టమవుతోంది. రాజకీయాల్లో ఎదురుదెబ్బలు తిని నిలదొక్కుకున్నోళ్లు మాత్రమే ఆచితూచి ఖర్చు చేస్తున్నారు.కార్లకు లోన్లు ఇస్తున్నారని...రాజకీయంలో ఓ స్థాయికి ఎదిగి డబ్బులు సంపాదించిన వారు కార్లు మెయింటైన్ చేసేవారు. ఇది ఒకప్పటి పరిస్థితి. కానీ ఇప్పుడు ఛోటా మోటా లీడర్లందరూ కార్లు కొనుగోలు చేస్తున్నారు. వాయిదాల పద్ధతిలో ఫైనాన్స్, బ్యాంకులు కార్లకు లోన్లు ఇస్తున్నాయి. దీంతో సర్పంచ్ నుంచి మొదలుకుని ఎంపీపీ, జడ్పీటీసీ వంటి పదవుల్లో ఉన్నవారు... ఓడిపోయిన వాళ్లూ, పార్టీ పదవుల్లో కొనసాగుతున్న వారు, నామినేటెడ్ పదవులు పొందిన వారు దాదాపు అందరూ కార్లు మెయింటేన్ చేస్తున్నారు. కారుకు ముందూ, వెనకాల పదవి, హొదా పేరుతో రేడియం స్టిక్కర్లు అంటించుకుని, స్టీరింగు ముందు తమ పార్టీ కండువాను పరచుకుని దర్పం ప్రదర్శిస్తుంటారు. గొప్పలకు పోయి...రాజకీయాల్లో తిరుగు తున్నవారు నలుగురి ముందు గొప్పగా ఉండేందుకు ప్రయత్నిస్తుం టారు. రోజూ కార్లలో తిరగడానికి పెట్రోల్, డీజిల్ కోసం తక్కువలో తక్కువ రూ. వెయ్యి వెచ్చించాల్సిందే. నలుగురిని వెంట వేసుకుని వెళ్లడంతో వారికి భోజనం, రాత్రికి ఇంత మందు సర్దాల్సిందే. కనీసం రోజు ఖర్చు ఎంత లేకున్నా రూ.2 వేల నుంచి రూ.3 వేలు ఖర్చు చేస్తారు. సరాసరిగా నెలలో వాళ్లు రూ. 40 వేల నుంచి రూ.50 వేల దాకా ఖర్చు చేస్తున్నారు. కొందరు అవసరం ఉంటేనే కారు బయటకు తీస్తుండగా... మెజారిటీ లీడర్లు రోజూ కారులోనే షికారు చేస్తుంటారు. కొందరు లీడర్లు పైరవీల మీద... మరికొందరు కాంట్రాక్టుల ద్వారా డబ్బులు సంపా దిస్తుంటారు. అవి కూడా అందరికీ

2లో

జగన్ గారూ...! అపాచీ పరిశ్రమ ఏది...?

రెండేళ్లు దాటినా ప్రారంభం కాని పనులు పరిహారం చెల్లింపులోనూ జాప్యం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి :"మాట తప్పను... మడమ తిప్పను" రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరచూ చెప్పే డైలాగ్ ఇది. వైసీపీ నేతలు కూడా ఇదే మాట చెబుతుంటారు. అపాచీ పరిశ్రమ ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రి జగన్ అధికార పార్టీ నేతలు ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మారాయి. భూమి పూజ చేసి రెండేళ్లు దాటినా ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. బాధితులకు పరిహారం చెల్లింపులోనూ జాప్యం చోటు చేసుకుంటోంది. పరిశ్రమ పనులు ప్రారంభం కాకపోవడంతో ఉంటుందో... పోతుందో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు వద్ద అపాచీ పాదరక్షల పరిశ్రమ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2022 జూన్ 23వ తేదీన భూమి పూజ చేశారు. 15నెలలు అనగా 2023 సెప్టెంబరు నాటికి పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి జగన్ నాడు హామీ ఇచ్చారు. ఈ పరిశ్రమతో ఇనగలూరుకు కొత్త ఉషోదయం వస్తుందని ఆయన ప్రకటించారు. అయితే ఈ భూమి పూజ జరిగి రెండేళు ్ళ దాటినా ఇంతవరకు పరిశ్రమ నిర్వాహకులు పనులు ప్రారంభించలేదు. ముఖ్యమంత్రి జగన్ చెప్పిన గడువు దాటి ఆరు నెలలు అయి పోయింది. అయినా ఈ పరిశ్రమ పనులు ప్రారంభానికే నోచుకోలేదు. ఈ పరిశ్రమ పనులు ఎందుకు ఆపేశారో స్పష్టత ఇచ్చే నాథుడే కరువయ్యారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే ఇనగలూరు వద్ద అపాచీ పాదరక్షల పరిశ్రమ ఏర్పాటు అనుమానమేనని అంటున్నారు. శ్రీకాళహస్తి మండలం ఇనగలూరులో హిల్‌టాప్ ఎస్ఈజెడ్ డెవలప్‌మెంట్ ఇండియా ప్రైవెట్ లిమిటెడ్ (అపాచీ) పరిశ్రమ మొదట విడతగా 298 ఎకరాల విస్తీర్ణంలో రూ.700కోట్లతో ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 10వేల మందికి ఉపాధి లభిస్తుందని... దీని ద్వారా ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని జగన్ స్వయంగా చెప్పారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని నాడు అన్నారు. ఇనగలూరులో శంకుస్థాపన చేస్తున్న ప్రాజెక్టు 15 నెలల్లోనే అంటే సెప్టెంబరు 2023 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందని జగన్ స్వయంగా ప్రకటించారు. ఈ పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభిస్తే ప్రత్యక్షంగా 10 వేల మందికి నేరుగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. ఇందులో 80 శాతం మంది మహిళలే ఉద్యోగులుగా ఉంటారని కూడా ఆయన ఆనాడు చెప్పారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి శంకుస్థాపన చేసే అవకాశం దేవుడు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పరిశ్రమ యాజమాన్యానికి అభినందనలు కూడా తెలిపారు. యాజమాన్యానికి ఏ రకమైన సమస్య వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే ప్రభుత్వం అందుబాటులో ఉంటుందన్నారు. పరిశ్రమ వారికి ఏ రకమైన సమస్యలున్నా తమ సమస్యలుగా భావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి హామీల వరకు బాగానే ఉన్నాయి. అయితే క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యల వలన అపాచీ పరిశ్రమ నిర్మాణం కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి భూమి పూజ చేసిన పరిశ్రమకు రెండేళ్లు దాటినా పనులు ప్రారంభించక పోవడం అనుమానాలకు తావిస్తోంది. తిరుపతి జిల్లా మంత్రులు కానీ... స్థానిక శాసనసభ్యులు కానీ ఈ పరిశ్రమ గురించి చొరవ చూపక పోవడం భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పరిహారం చెల్లింపులోనూ... శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు వద్ద అపాచీ పరిశ్రమ ఏర్పాటుకు సేకరించిన భూమికి సంబంధించి ఇంకా కొంతమంది రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉంది. ఈ పరిశ్రమ కోసం మొత్తం 316 ఎకరాల భూమి సేకరించారు. ఎకరా ధర రూ.17.50లక్షలు నిర్ణయించారు. ఇందులో చాలా మందికి పరిహారం చెల్లించారు. ఈ పరిహారం విషయంలో వాంపల్లె, జగ్గరాజుపల్లెకు చెందిన కొంతమంది రైతులు న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. ఈ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. రైతులతో చర్చించి సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వమూ ముందుకు అడుగు వేయలేదు. ఈ కారణంగానే పరిశ్రమ పనులు ప్రారంభం కాలేదని కొందరు అంటున్నారు. అపాచీ పరిశ్రమ భూ సేకరణలో పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందనే ఆరోపణలూ ఉన్నాయి. ఓ నేత పరిశ్రమలో వాటా అడగారని కూడా ప్రచారంలో ఉంది. ఈ విషయం శివయ్యకే ఎరుక.పర్యావరణ అనుమతులు రాకనే... శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు వద్ద ఏర్పాటు చేయనున్న అపాచీ పాదరక్షల పరిశ్రమకు పర్యావరణ అనుమతులు రాక పోవడంతోనే యాజమాన్యం పనులు ప్రారంభించలేక పోతోందని తిరుపతి ఏపీఐఐసీ అధికారులు చెబుతున్నారు. అటవీశాఖ వారు పర్యావరణ అనుమతులు ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని వారు అంటున్నారు. ముఖ్యమంత్రి జగన్ చిత్తశుద్ధితో వ్యవహరించి ఉంటే ఈ పరిశ్రమ పనులు ఎపుడో పూర్తయ్యేవని స్థానికులు అంటున్నారు.

కరపత్రాలు, పోస్టర్లపై లెక్కలు చూపాల్సిందే : రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్

(మొదటి పేజీ తరువాయి)మరో కాపీని తప్పని సరిగా అందించాలన్నారు. రాజకీయ పార్టీలు, ఇండిపెండెంట్లు ముద్రించే కరపత్రాలు, పోస్టర్లలోనే ముద్రించే సంఖ్య వివరాలు లేకపోతే చట్టపర్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తిరుపతి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి నగరంలోని ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, స్మార్ట్ సిటీ జి.ఎం చంద్రమౌళి, డిప్యూటీ తాసీల్దార్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయం మోజులో జీవితాలు అతలాకుతలం

(మొదటి పేజి తరువాయి) కలిసిరావు.ఏదో సాధించాలనే భ్రమలో రాజకీయంలో ఏదో సాధిస్తామన్న భ్రమల్లో అడ్డగోలు ఖర్చులతో ఆస్తులు కరిగిపోయి అప్పులపాలై అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికార పార్టీ నాయకులంటే వాళ్లకేం తక్కువ అని అందరూ అనుకుంటారు. కానీ చాలా మంది అప్పుల్లో కూరుకుపోయి ఉన్నట్టు తెలుస్తోంది. తమ ఖర్చులకు తగ్గట్టుగా సంపాదన లేకపోవడం మూలంగా వాళ్లు అప్పులు చేయడం... అప్పులు తీర్చేందుకు ఆస్తులు అమ్ముకోవడం పరిపాటిగా మారింది. ఆస్తులు పోయినా ఇంకా అప్పులు చేసి కొందరు రోడ్డున పడుతున్నారు. రాజకీయాల్లో రాణించినా అందరూ ఆర్థికంగా ఎదుగుతారని అనుకోవడం భ్రమే అవుతోందని చాలా మంది నేతలు అంటున్నారు. రాజకీయాలు నమ్ముకుని నిలువునా మునిగి పోయామని మరికొందరు వాపోతున్నారు. శ్రీకాళహస్తిలో అయితే ఇలాంటి నేతలు చాలా మందే ఉన్నారు. అందుకే రాజకీయ నేతలూ ముందుచూపుతో నడుచుకోండి. మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబ సభ్యులను నట్టేట ముంచకండి.

క్షయ వ్యాధి (టి.బి.) బారిన పడకుండా జాగ్రత్తలు అవసరం
- డాక్టర్ యువి ప్రసాద్.

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రజలు చేయవాది బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఆవశ్యకమని శాస్త్రవేత్త యు.వి.ప్రసాద్ తెలిపారు. చంద్రగిరిలోని భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ లోని ఆరోగ్య పరిశోధన విభాగంకు చెందిన "ఆదర్శ గ్రామీణ ఆరోగ్య పరిశోధన విభాగం (మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ - ఎం.ఆర్.హెచ్.ఆర్.యు)", జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్.టి.ఇ.పి.)- చంద్రగిరి కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు గ్రామీణ వైద్య ఆరోగ్య శిక్షణ కేంద్రం (ఆర్. హెచ్. టి. సి.)ల సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 24వ తేదీన ప్రపంచ క్షయవ్యాధి (టి.బి.) దినాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎం.ఆర్.హెచ్.ఆర్.యు. శాస్త్రవేత్త డా. యు.వి. ప్రసాద్ సభికులను ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చిన తర్వాత చికిత్స తీసుకునే బదులుగా అసలు ఆ వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఆవశ్యకం అని అన్నారు. ఆధునిక యుగంలో ఇలాంటి వ్యాధులు ప్రబలడానికి జీవన శైలిలో మార్పులు, తప్పుడు ఆహారపు అలవాట్లు అని, మన అసహజ ప్రవర్తనవల్ల ఈ వ్యాధుల బారిన పడుతామని అన్నారు. క్షయవ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయుంచుకోవడం ఎంత ముఖ్యమో దానికంటే ఆ వ్యాధి బారిన పడకుండా చూసుకోవడం అత్యావశ్యకం అని అన్నారు. క్షయవ్యాధి వచ్చినట్లు నిర్ధారణ అయినట్లయితే వైద్యులు సూచించిన విధంగా తప్పని సరిగా ఆరునెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడవలసి ఉంటుందని, వ్యాధి ఉపశమించిందనే మిథ్యా భావన లేదా ఏదైనా అసౌకర్యాల వలన మందులు సరిగా వాడకపోయినచో ఈ వ్యాధి మరింత తీవ్రతరమయ్యే ప్రమాదం ఉంటుందని తెలిపారు. అలాగే ఔషధాలతో పాటుగా విటమిన్ డి, విటమిన్ ఎ, జింక్ తదితర పోషకాలు సమృద్ధిగా ఉన్న పోషకాహారాన్ని తీసుకొనడం ద్వారా వారి ఆరోగ్యం త్వరితంగా మెరుగవుతుందని అన్నారు. 2025 సంవత్సరాంతానికి క్షయవ్యాధిని నిర్మూలించాలనేది భారత ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా. సుబ్బారెడ్డి మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలనకు అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్.టి.ఇ.పి.) సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ మరియు చంద్రగిరి కేంద్ర నిర్వహణాధికారి బి. వెంకటరమణ క్షయవ్యాధి లక్షణాలను సవివరంగా వివరిస్తూ ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు ఉండుట, దగ్గినప్పుడు తెమడ (గళ్ళ లేదా కఫం)లో రక్తం పడుట, బరువు తగ్గుట, తరచుగా జ్వరం, ఛాతిలో నొప్పి, ఆకలి మందగించుట వంటి లక్షణాలు ఏవైనా కనిపించిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కంద్రాన్ని సంప్రదించి గళ్ళ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రంలో ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షకు ఆర్.టి.పిసిఆర్ ద్వారా ఉచితంగా గళ్ళ పరీక్షలు, ఉచిత చికిత్స మరియు ఉచిత మందుల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ వ్యాధి నివారణకు అందరం కలిసి పనిచేయాలని కోరారు. అనంతరం చంద్రగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి క్లాక్ టవర్ వరకు క్షయవ్యాధి నిర్మూలన గురించి నినదిస్తూ ర్యాలీ నిర్వహించి, స్థానిక ప్రజలను చైతన్య పరిచే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. హెచ్. టి. సి. హెల్త్ సూపర్వైజర్ కె. నారాయణరాజు, హెల్త్ అసిస్టెంట్ పి. సుబ్బలక్ష్మి, హౌస్ సర్జన్స్ సుచరిత, వేణుశ్రీ, తేజశ్వీబీ నర్సింగ్ స్టాఫ్ భాను, శ్వేత, జయశ్రీ, చంద్రగిరి బిసి సంక్షేమ బాలుర హాస్టల్ విదార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధే నా అజెండా: బొజ్జల సుధీర్ రెడ్డి

లక్కమనేని మధు రాక ఎంతో ఆనందం -కష్టపడిన కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "అభివృద్ధే నా అజెండా. అభివృద్ధిలో మా తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని ఆధర్శంగా తీసుకుని ముందుకు వెళతా. టీటీడీ మాజీ ఛైర్మన్ కనుమూరి బాపిరాజుతో సన్నిహిత సంబంధాలు ఉన్న ప్రముఖ నేత లక్కమనేని మధు తెలుగుదేశంలో చేరడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది టీడీపీకి శుభ పరిణామం. కష్ట కాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇస్తాం. సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని" టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ వైసీపీ నేత లక్కమనేని మధు, మాజీ కౌన్సిలరు రవీంద్రబాబు, నవీన్, సాయి తమ అనుచరులు మిత్రబృందం సుమారు 5వేల మందితో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి, జంగాలపల్లె తులసిరామిరెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లక్కమనేని మధు, రవీంద్రబాబు, సాయి, నవీన్ చేరికను పురస్కరించుకుని శ్రీకాళహస్తిలో భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వెలంపాళెం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ... జయరామరావువీధి, బజారువీధి, తేరువీధి, నెహ్రూవీధి, పెళ్లిమండపం, బాబుఅగ్రహారం కూడలి, పాతబస్టాండు, ఎన్టీఆర్ కూడలి మీదుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం చేరుకుంది. వేలాది మందితో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ పాలనలో అరాచకం పెరిగి పోయిందన్నారు. ఈ అరాచకం పోవాలంటే ప్రజలు మార్పును స్వాగతించాలన్నారు. అందులో భాగంగానే లక్కమనేని మధు వైసీపీని వీడి తెలుగుదేశం కుటుంబంలోకి వచ్చారన్నారు. లక్కమనేని మధు టీడీపీలో చేరుతున్నారని తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి, ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి, కుమార్తె పవిత్రారెడ్డి ముగ్గురూ కలసి ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగింపులు చేశారన్నారు. వారు ఎన్ని హామీలు ఇచ్చినా లక్కమనేని మధు మాత్రం తన మనసు మార్చుకోలేదన్నారు. అందుకు లక్కమనేని మధును అభినందిస్తున్నట్లు చెప్పారు. బియ్యపు మధు తన ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఎపుడు మాట్లాడినా శివం టు శివం... స్వర్ణముఖినది సుందరీకరణ, కైలాస ముక్తిధామం చేశామని ఎమ్మెల్యే చెబుతుంటారన్నారు. వీటిలో ఏ పనైనా పూర్తి చేశారా...?అని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. కొవిడ్ వేళ ఆయన ఒక్కరే ప్రజలకు సేవ చేసినట్లు బియ్యపు మధు గొప్పలు చెబుతుంటారన్నారు. ఇతరుల సొమ్ముతో కోడిగుడ్లు, కూరగాయలు పంపిణీ చేసి... తానే చేశానని ఆయన చెబుతున్నారన్నారు. కొవిడ్ సాయం పేరుతో వసూలు చేసిన సొమ్ము కూడా బియ్యపు మధు నొక్కేశారని ఆయన ఆరోపించారు. బియ్యపు మధు ఎమ్మెల్యే అయ్యాక రాజీవ్ నగర్ లో కబ్జాలు పెరిగి పోయాయన్నారు. పేదల స్థలాలు కబ్జా చేసి వైసీపీ నేతలు కొందరు వ్యాపారం చేస్తున్నారన్నారు. ఇలాంటి వారికి ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే శ్రీకాళహస్తిని అభివృద్ధి పథంలో తీసుకెళతానన్నారు. శ్రీకాళహస్తి యువతకు స్థానిక పరిశ్రమల్లో 33శాతం రిజర్వేషనుతో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధిలో శ్రీకాళహస్తిని తిరుపతి జిల్లాలోనే అగ్రబాగాన నిలుపుతానన్నారు. శాసనసభ్యులు అంటే ఎలా ఉండాలో చూపుతానన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించి వారి మన్ననలు పొందుతానన్నారు. ఇందుకు శ్రీకాళహస్తి వాసులు సహకరించాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అంతకు మునుపు లక్కమనేని మధు మాట్లాడుతూ... వైసీపీ పాలనలో అక్రమాలు, రౌడీయిజం చూడలేకనే టీడీపీలో చేరానన్నారు. కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయానికి తనవంతు పాత్ర పోషిస్తానన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీకాళహస్తిలో పేదలకు సొంతింటి కల నెరవేర్చడానికి కృషి చేస్తామన్నారు. ఇక ఆయన వైసీపీ నేతల తీరుపై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహయాదవ్, స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు. కాగా టీడీపీలో చేరిన వారిలో గౌస్ బాషా, మస్తాన్, అబ్దుల్ కరీమ్, షేక్ మైను, రంగాచారి, సురేంద్ర, లక్ష్మణ్, లక్ష్మీపతి, చిట్వేలు విజయభాస్కర్ ,వారి మిత్ర బృందం ఉన్నారు.

టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన కన్నావరం హరిబాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని గాండ్ల, తెలికుల బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటమును అందించారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్ద గాండ్ల సామజిక వర్గానికి చెందిన ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గాండ్ల కులస్తుల సమస్యను తెలుసుకుని, ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా గాండ్ల, తెలికుల సామజిక వర్గం నుండి గాండ్ల,తెలికుల బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు మాజీ ముఖ్య మంత్రి, టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటమును బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు గాండ్ల,తెలికుల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ చిత్రచేడు విశాలాక్షి, గిద్దలూరి ప్రభాకర్, హరగోపాల్,సింగవరపు సత్యనారాయణ,దూదిరాము తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - గూడూరు : ప్రగతి సేవ సంస్థ ఆధ్వర్యంలో కొండూరు సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఐసీఎస్ రోడ్డులో కూరగాయలు మార్కెట్ సమీపంలో ఆదివారం మజ్జిగ, మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథి డాక్టర్ రోహిణి చేతులమీదుగా 1000 మందికి మజ్జిగ, గుగ్గిళ్ళు, పులిహోరను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, సెక్రెటరీ జీ.చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, పూడి విజయ్, హరిబాబు,రవీంద్రా రెడ్డి, కార్యవర్గ సభ్యులు పురందర్ రాజు, శ్రీనివాసులు, ప్రభాకర్, కేఆర్ఎం, మామడూరు రాధయ్య, కుమార్ నాయుడు, పిల్లెళ్ల శీను, మనపాటి శ్రీనివాసులు, వెంకట కృష్ణయ్య, పోతిరెడ్డి పెంచలయ్య, సంచి మునిప్రసాద్, వాకాటి శ్రీనివాసులు, నాగరాజు, కృష్ణా రెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెను పార్టీల కతీతంగా అభివృద్ధి చేస్తాం:పులి వర్తి నాని

తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డితోపాటు అనుచరులను టిడిపి లోకి చేరిక- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పులివర్తి నాని

విశాలాంధ్ర- రామచంద్రాపురం : మీ అందరిలో మీ కుటుంబ మనిషిగా అందుబాటులో ఉంటా ప్రతి పల్లెను పార్టీల కతీతంగా అభివృద్ధి చేస్తానని చంద్రగిరి తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు ఆదివారం మండలంలోని అనుప్పల్లి పంచాయతీ నూతి గుంట పల్లెకు చెందిన వైయస్సార్ సిపి నాయుకుడు తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి తన మిత్రులతో కలిసి వైయస్సార్ సిపి వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు వారికి పులివర్తి నాని తెలుగు దేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ వై ఎస్ ఆర్ పార్టీ పెట్టినప్పుడు నుంచి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డానని ఆరోజు నుంచి ఈరోజు వరకు కూడా నాకు ఎలాంటి గుర్తింపు రాలేదని వాపోయారు పులివర్తినాని ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారని ఆయన స్ఫూర్తితో తెలుగు దేశం పార్టీ లో చేరార న్నారు అందరినీ కలుపుకొని నాని అన్న విజయానికి కృషి చేస్తానని తెలిపారు అనంతరం సీనియర్ నాయకులు బిజెపి,జనసేన నాయకులు వైసిపి పాలనపై మండిపడ్డారు పులివర్తి నాని మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలుగు దేశం పార్టీలో ప్రతిఒక్కరిని పేరు పేరునా అభినందనలు తెలిపారు మీకు ఏ కష్టమొచ్చినా మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు అదే విధంగా మాజీమంత్రి ముద్దుకృష్ణమ నాయుడు లా అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తానని ప్రతిఒక్కరికి సమానం అభివృద్ధి చేసి మీ గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తానని తెలిపారు తెలుగు దేశం పార్టీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తారని రాష్ట్రం అభివృద్ధి పథంలో నిలవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా చూడాలన్నా నన్ను రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని చంద్రగిరి ఎమ్మెల్యే గా రెండు సార్లు గెలిపించారని వేల కోట్లు సంపాదించాడని ఏనాడూ ప్రజలకు అందుబాటులో లేకుండా నియోజకవర్గం ను గాలికొదిలేసారని మండిపడ్డారు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రగిరి అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు రాష్ట్రంలో కూటమి తెలుగు దేశం పార్టీ,బిజెపి,జనసేనలతో ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి, సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, నీలకంత చౌదరి,మహబూబ మహమ్మద్ రఫీ, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్నబాబు, ఉమాపతి నాయుడు,జెడి జగన్,రావిళ్ళ గిరిబాబు,మునిరత్నం నాయుడు, మాజీ ఎంపిపి బిందుమాధవి , కొట్టే నరసింహా రెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు గుణసుందరి, ఎద్దుల సుబ్రహ్మణ్యం రెడ్డి, సోము రాయలు, విజయకుమార్ రెడ్డి, పసుపులేటి విజయకుమార్, కొల్లం గుంట ముని రామిరెడ్డి,డి హరిప్రసాద్,సి రవి లెక్కల సురేంద్ర నాయుడు, మచ్చా మోహన్ బాబు, మహబూబ్ రఫీ, జనసేన మహిళా నాయకురాలు అరుణ, బిజెపి అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు, ప్రసాద్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీ కార్యదర్శిగా భాద్యతలు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం నకు చేరిన పొదలకుంట పల్లి గ్రామ పంచాయతీ కి చాలా కాలం గా రెగ్యులర్ కార్యదర్శి లేక ఇంతవరకు ఇంచార్జి పాలన తో సాగింది. ప్రస్తుతం రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలల నేపథ్యంలో నూతన కార్యదర్శి గా పులిచర్ల (మం) కల్లూరు సచివాలయంలో పనిచేస్తున్న ఫయాజ్ ను పొదల కుంట పల్లి గ్రామ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాలు. ఈ క్రమంలోనే ఫయాజ్ శనివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు కు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ముందుకు తీసుకెళతాని తెలిపారు.

వైభవంగా కూరబదేవర

విశాలాంధ్ర-గంగవరం:మండలంలోని దండపల్లి కురప్పల్లి గ్రామంలో ఆదివారం జరిగిన కురుభ కులస్తుల దేవర్ల దైవ మహోత్సవ కార్యక్రమానికి పలువురు కురుభ సోదరులు వారి కుటుంబ సమేతంగా హాజరై అజ్జి బీరేశ్వరస్వామిని దర్శించు కున్నారు. ఇక్కడ జరిగిన దేవరకు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన కురబ కులస్తులు ఏకమై స్వామి వారికీ ప్రతీయేక పూజలు నిర్వహించడం జరిగింది. గత ముప్పై సంస్థరాలు క్రితం నిర్వహించడం జరిగింది తిరిగి ఇక్కడ కార్యక్రమం నిర్వహించడం తో కురబాకులస్థితులు ఉత్సహంతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ, పలువురు తెలుగు దేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

3వ వార్డులో మేరిగ రేవంత్ రెడ్డి ప్రచారం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణండాక్టర్లోని 3వ వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి కాలనీలోని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. వృద్ధులు రేవంత్ ను ఆలింగనం చేసుకున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, చోళవరం గిరిబాబు, తాళ్లూరు శ్రీనివాసులు, కొండూరు సునీల్ రెడ్డి, మనుబోలు సతీష్ రెడ్డి, అల్తాఫ్, జలీల్, బాబు, సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.

సదుంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం

విశాలాంధ్ర - సదుం : ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా సదుం కమ్యూనిటీ వైద్యశాల అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరిగింది. మెడికల్ సూపరింటెండెంట్ డా''జి సి పుష్ప కుమారి, డాక్టర్ గిరీష్ , టి బి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ మేడం మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ సమాజిక బాధ్యత, మన అందరి పంతం టీబీ అంతం, టీబీ ఓడిపోతుంది దేశం గెలస్తుంది టీబీ ఒక అంటువ్యాధి ముఖ్యంగా పేద ప్రజలుకు, అధిక జనాభా, మురికి వాడలలో నివసించే ప్రాంతంలో వున్నవారికి ఈ వ్యాది ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది ఈ వ్యాధి గ్రాస్తులు దగ్గినపుడు లేదా తుమ్మునపుడు తుంపరులు దొర గాలిలో సూక్ష్మ క్రీములు కలిగి వ్యాధి ఆరోగ్యవంతులకు వ్యాపింపజేస్తుంది టీబీ వ్యాధి లక్షణాలు రెండు వా రాలకు మించి ఉండటం దగ్గినపుడు రక్తం పడటం, తరుచుగా జోర్వం రావటం, ఛాతిలో నొప్పి రావటం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వాటి లక్షణాలు ఉంటే నగరి ఆరోగ్యం కేంద్రంలో డాక్టర్ ను సంప్రదించి టీబీ వ్యాధికి సంబందించిన గాళ్ళు పరీక్షలు మరియు కావలిసిన మందులు ఉచితంగా లభించును మరియు టీబీ రోగి మందులు వాడు సమయంలో పోషకాహారం తీసుకొనుటకు నెలకు 500 రూపాయలు మీ బ్యాంకు అకౌంట్ జామచేయడం జరుగుతుందన్నారు.

అంగరంగవైభవంగా శ్రీవారి పారువేటి ఉత్సవం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో ని ఆవుల పల్లి గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వారి పార్వే టోత్సవం ను, ఉభయ దారులు గా పెద్ద ఉప్పర పల్లి కమ్మ వంశస్తులతో టిటిడి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఉదయం స్వామి వారి కి అభిషేకాలు, హోమాలు, శ్రీవారిగాత్ర గానం, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం భక్తులు కు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ రాహుల్, అర్చకులు గోపి ఆచార్యలు, గురుమూర్తి భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్

ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - రేణిగుంట : ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంను నిర్వహించారు. రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాలలో ఆదివారం కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంను నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు రేణిగుంట రూరల్ సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో రేణిగుంట సబ్ డివిజన్, గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో విప్పమాని పట్టెడ, సూరప్పకాశం, అత్తూరు, గాజులమండ్యం గ్రామాల పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతులు చేసేందుకు గాను కేంద్ర సాయుధ బలగాలతో కవాతును నిర్వహించారు.ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే ధ్యేయంగా పోలీసులు ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజులమండ్యం ఎస్ఐ సునీల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీకి మద్దతు ఇవ్వండి

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బహుజనుల ఆత్మీయ సమ్మేళనం.

విశాలాంధ్ర - చంద్రగిరి: రాబోయే సాధారణ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి పిలుపునిచ్చారు. చంద్రగిరిలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బహుజనుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి, బిఎస్పీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి అధ్యక్షుడు బాదురు ఎల్లయ్య హాజరై ప్రసంగించారు. జరగబోయే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీకి మద్దతు ఇవ్వాలని పుణ్యమూర్తి తీర్మానం చేసారు. రాజ్యాంగ అనుకూల శక్తులు, వ్యతిరేక శక్తుల మధ్యే 2024 ఎన్నికల పోరాటమని అందుకు అనుగుణంగా బహుజన వర్గాలను చైతన్యం చేస్తున్నామన్నారు. బిజెపికి చెందిన ఓ ఎంపీ 400 పార్లమెంటు సీట్లు గెలిస్తే రాజ్యాంగంలో నుంచి లౌకిక వాదం, సెక్యులర్ పదాలను తిసేస్తామనటం అత్యంత బాధాకరం అన్నారు. విభిన్న సంస్కృతులు, విభిన్న జాతులు, విభిన్న ఆచారాలతో బ్రతుకుతున్న భారతదేశం ఇలాంటి అంతరాలను ప్రేరేపిస్తున్న బిజెపికి ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రధాన పార్టీలు మద్దతు తెలుపుతున్నాయి వారికి ఓటు వేస్తే పరోక్షంగా బిజెపికి ఓటు వేసినట్లేనని తెలిపారు. సెక్యులర్ భావజాలంతో పనిచేస్తున్న పార్టీ నేతలపై ఈడీ, సిబిఐ'ల చేత దాడులు చేయిస్తూ జైలుకు పంపుతూ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్నారన్నారు. అనేక త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానుభావులు కళ ఇదా..?సెక్యులర్ పదాన్ని, దేశాన్ని కాపాడుకోవడానికి బహుజనుల సమాజ్ పార్టీకి మద్దతు తెలిపామని దేశ భవిష్యత్తు ఎలా ఉండాలో వివరిస్తూ గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పృథ్వి, బాలచంద్ర, చింతమాకుల రెడ్డప్ప, ఆవుల నాగరాజ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డాట్ తో టీబీకి చెక్

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: ఆరు నెలల నిరంతర డాట్ కోర్సు వాడటం ద్వారా టీబీ వ్యాధి గ్రస్తులు ఆ వ్యాధి నుంచి విముక్తి పొందచ్చని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. శ్రీకాళహస్తి టీబీ యూనిట్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ క్షయ నివారణా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు ఏరియా ఆసుపత్రి నుంచి పట్టణ వీధుల గుండా వ్యాధి నివారణపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉంటే ప్రభుత్వాస్పత్రిలో గల్లపరీక్షలు చేసుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే డాట్స్ చికిత్స ద్వారా 6 నుం చి 8 నెలల్లోపు సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని స్పష్టం చేశారు. క్షయవ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం నెలకు రూ.500 పెన్షన్ సౌకర్యం కల్పిస్తోందని తెలిపారు. వ్యాధిపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహన వస్తే సమూలంగా పారదోలడం సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీబీ విభాగ సూపర్ వైజరు రామకృష్ణ, స్కిట్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లత, ఎల్టీ గుణవతి తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో తిరుగులేని విజయం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సొంతం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తిరుగులేని విజయం సాధిస్తారని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ అన్నారు.ఆదివారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మోహిత్ రెడ్డికి ముందస్తు అభినందనలు తెలియజేశారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో మోహిత్ రెడ్డి అత్యధిక మెజారిటీ ముందు 2019 నాటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 41, 755 మెజారిటీ తుడిచిపెట్టుకు పోతుందన్నారు.తండ్రికి తగ్గ తనయుడిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చంద్రగిరి ప్రజలకు సేవ చేస్తారని స్పష్టం చేశారు.

రణధీర్ పురంలో టీడీపీకి భారీ షాక్

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిక

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి అర్బన్ మండలం రణధీర్ పురం పంచాయతీలో టీడీపీకి భారీ షాక్ తగిలింది.టీడీపీ నుంచి మాజీ ఎంపీటీసీ రేణుక గురు మూర్తితో పాటు ఏకంగా 200 మంది వైసీపీలో చేరారు.ఆదివారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు.జై జగన్,జై చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,జై మోహిత్ రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు. సమర్థవంతమైన నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ నాయకులు,కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నాం.. అండగా నిలుస్తూ.. ఆపదలో ఆదుకుంటూ భరోసా కల్పిస్తున్నట్లు తెలియజేశారు.అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఇంచార్జ్ పీఎం లక్ష్మీనారాయణ, సప్తగిరి కాలనీ పార్టీ ఇంచార్జ్ అశోక్ కుమార్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు షేక్ రజాక్, సప్తగిరి కాలనీ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం, ఉప సర్పంచ్ మల్లెమొగ్గలు ఉమాపతి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే టీబీ వ్యాప్తికి మూలం

విశాలాంధ్ర- సత్యవేడు:క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే టీబీ వ్యాప్తికి మూలమని సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యురాలు డాక్టర్ మానస చెప్పారు.ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల సీనియర్ టీబీ సూపర్వైజర్ అనూష ఆధ్వర్యంలో జరిగిన క్షయ వ్యాధి నిర్మూలన ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ క్షయ వ్యాధి ముఖ్యంగా ఊపిరితిత్తులపై పనిచేస్తుందన్నారు. ట్యూబర్ కోలోసిస్ బ్యాక్టీరియా వల్ల క్షయ వ్యాధి వస్తుందన్నారు. క్షయ వ్యాధి సోకితే దగ్గు,జ్వరం,ఆకలి మందగించడం, కఫంలో రక్తం పడడం వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు.అయితే క్షయ వ్యాధిగ్రస్తులు తుమ్మినప్పుడు గాలి బిందువుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. రోగనిరోధక శక్తి బలహీనంగా ఉండే వ్యక్తులకు ఈ వ్యాధి సరవేగంగా వ్యాప్తి చెందుతుంది అన్నారు.క్షయ వ్యాధి లక్షణాలు కనిపించగానే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గల్ల,చర్మం, ఛాతి ఎక్రే వంటి పరీక్షలు చేసుకోవాలని ఆమె సూచించారు.వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నుంచి తొమ్మిది నెలల వరకు మందులు వాడాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఈ వ్యాధి ఇతర దేశాలతో పోలిస్తే మనదేశంలో ఎక్కువగా ఉందన్నారు.స్థానిక సీనియర్ టీబీ సూపర్వైజర్ అనూష మాట్లాడుతూ క్షయ వ్యాధికి సంబంధించిన వైద్య పరీక్షలు చేసుకోవడానికి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక విభాగం ఉందన్నారు.క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీతో పాటు నిక్షణ పోషణ యోజన పథకంలో నెలకు 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇదే తరహాలో సత్యవేడు మండలం దాసు కుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్,దాసు కుప్పం పిహెచ్సి ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం,హెల్త్ సూపర్వైజర్ నాగజ్యోతి,హెడ్ నర్స్ పార్వతి,ఫార్మసిస్టు భార్గవి,పలువురు నర్సులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు పెంపుకు కృషి చేస్తాం

చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర -చిత్తూరు: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తన వంతు కృషి చేస్తానని చిత్తూరు పార్లమెంట్ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఆదివారం బెంగళూరులోని ఆంధ్రప్రదేశ్ ఐటి ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి పలమనేరు టిడిపి అభ్యర్థి అమర్నాథ్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ ఐటీ రంగానికి గుర్తింపు తెచ్చింది చంద్రబాబు నాయుడే నని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అప్పటి రాజధాని హైదరాబాద్ ను ఐటి పరంగా పలు రకాలుగా అభివృద్ధి చేసి అనేక కంపెనీలను తీసుకొచ్చి సామాన్య మధ్యతరగతి చెందిన వేలాది మందికి ఐటి పరంగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు కె దక్కిందన్నారు. చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రవ్యాప్తంగా అనేక ఐటీ రంగా సంస్థలు ఏర్పాటుతో పాటు అనంతపురంలో కియా వంటి సంస్థలు వచ్చి వేలాది మందికి ఉపాధి అవకాశాల్లో దక్కయన్నారు. అయితే గత ఐదేళ్లగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా పలు కంపెనీలు రాష్ట్రానికి రావడానికి మక్కువ చూప లేకపోతున్నాయి. తద్వారా వేలాది మంది నిరుద్యోగులు చెన్నై బెంగళూరు వంటి ప్రాంతాలకు ఉద్యోగ అవకాశాల కోసం వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల చిత్తూరు జిల్లాలోని అమర్ రాజా వంటి బహుళ జాతి సంస్థ మూతవడంతో అనేకమంది నిరుద్యోగులు వీధిని పడ్డారన్నారు. వైసిపి ప్రభుత్వం విధానాల వల్ల రాష్ట్రంలో పలు పారిశ్రామిక సంస్థలు మనగడ ప్రశ్నార్థకంగా మారిందని ,కొన్ని పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్ళిపోతుండగా మరికొన్ని పరిశ్రమలు మూతపడే పరిస్థితికి వచ్చాయని. దీంతో ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్య అభ్యసించిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కడం గగనమైందన్నారు. నేడు రాష్ట్రంలో సామాన్య మధ్యతరగతి కుటుంబాల పిల్లల సైతం ఐటి పరంగా వేలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్నారంటే అది చంద్రబాబు నాయుడు గారు పెట్టిన భిక్ష అన్న విషయాన్ని గుర్తించాల్సి ఉందన్నారు. తిరిగి రాష్ట్రంలో ఐటీరంగం పూర్వ వైభవం పొందాలంటే విజన్ ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉందని ఈ విషయాన్ని ఐటీ ఉద్యోగులు విజ్ఞప్తి తో ఆలోచించి రాష్ట్రంలో తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేవిధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాను చంద్రబాబు నాయుడు స్ఫూర్తితోనే ఉన్నత ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. చిత్తూరు పార్లమెంట్ సెగ్మెంట్ ను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో ఐటీ ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : పట్టణంలోని చర్చి వీధి గూడూరు పరిసరాల్లో 50 మంది నిరుపేదలకు మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ మగ్దూమ్ మాట్లాడుతూ దాదాపు 15 ఏళ్లుగా చేతనైనంత వరకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. మా సంస్థ అధ్వర్యంలో నిరాశ్రయులు, భిక్షాటన చేసే వారికి సొంత నిధులతో 169 వారాలు ప్రతి ఆదివారం 100 మందికి భోజనం పంపిణీ చేశామ న్నారు. ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ ను ఆదరిస్తున్న మిత్రులకు పెద్దలకు ముఖ్యంగా మా సంస్థ చేసే ప్రతి కార్యక్రమంలో హాజరవుతూ వారి దీవెనలు అందిస్తున్న పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ పొనక దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మగ్దూమ్, ఫరీన, సర్తాజుద్దీన్, అమ్మద్దీన్, అర్షద్లు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజం నిర్మిద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: క్షయ రహిత సమాజం నిర్మిద్దామని స్టెప్స్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ ప్రమీలమ్మ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణం నగరివీధిలో గల స్టెప్స్ సంస్థ కార్యాలయంలో ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమీలమ్మ మాట్లాడుతూ 2030 నాటికి క్షయ రహిత భారతదేశాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వం ఉచితంగా అందించే డాట్స్ ట్రీట్మెంట్ని ఆరు నెలల పాటు తీసుకుని మంచి పౌష్టికాహారం తీసు కోవాలని సూచించారు. అనంతరం వ్యాధిగ్రస్తులకు ప్రోటీన్ పౌడర్, గ్లూకోస్, మందులు, బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో స్టెప్స్ సంస్థ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, సిబ్బంది రమేష్, దేవేంద్ర, భాస్కర్, సురేష్, రోజా, సునీత, కళావతి పాల్గొన్నారు.

జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి

గెలుపే లక్ష్యం: అంజూరు చక్రధర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి విజయమే తమ లక్ష్యమని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ చెప్పారు. ఈ మేరకు ఆయన ఆదివారం శ్రీకాళహస్తి మండలం ఊరందూరుకు వెళ్లి కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కలసి సంఘీభావం ప్రకటించారు. అదేవిధంగా సుధీర్ రెడ్డికి అభినందనలు తెలియచేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. బొజ్జల కుటుంబానికి, తమ కుటుంబానికి చాలా సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. తమ తాత అంజూరు కృష్ణమూర్తి, బొజ్జల గంగి సుబ్బరామిరెడ్డి చాలా సన్నిహితంగా ఉండే వారన్నారు. 1967లో శాసనసభ ఎన్నికల్లో గంగి సుబ్బరామిరెడ్డి విజయానికి... ఆ తరువాత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి విజయానికి ఆయన ముఖ్య భూమిక పోషించారని ఈ సందర్భంగాం అంజూరు చక్రధర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్ ,రామయ్య, ప్రసాద్ ,షఫీ, మైనంపాటి చలపతి, వేణు, రంగయ్య, గోపాలకృష్ణ, చందు, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనే ధ్యేయం

విశాలాంధ్ర - సోమల: సోమల మండలంలోని ప్రభుత్వ వైద్యశాల డా.ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా బస్ స్టాండ్ నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన కు ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టారు. ఈ క్రమంలో వ్యాధి బారిన పడిన వారికి ఉచితం గా మందుల ను అందజేస్తుందని తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నప్పుడు సమీపంలో ని ప్రభుత్వ వైద్యశాల లోని వైద్యులు ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది ,ఏఎన్ఎంలు, ఆశ, సిహెచ్ఓ,అంగన్వాడీ టీచర్స్, పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన యువనేతలు

పార్టీలోకి ఆహ్వానించిన భూమన కరుణాకర రెడ్డి, భూమన అభినయ్

విశాలాంధ్ర -తిరుపతి : టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ సమక్షంలో స్థానిక రైల్వే కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వినోద్, రూపేష్,హుస్సేన్, ఇందా, కల్యాణ్, వంశీ,బాలాజీ తమ అనుచరులతో పెద్ద ఎత్తున ఊరేగింపుగా వచ్చి, వైఎస్సార్ సీపీలో చేరారు. సుమారు 2 వేల మంది వైఎస్సార్ సీపీలో చేరడం జరిగింది. ప్రవీణ్ రాయల్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం పద్మావతి పురంలోని భూమన నివాసం వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులకు భూమన కరుణాకర రెడ్డి, భూమన అభినయ్ కండువాలు కప్పి, వైఎస్సార్ సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారిని ఉద్దేశించి భూమన కరుణాకర రెడ్డి, భూమన అభినయ్ మాట్లాడారు. ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. మన జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు జగనన్నే అని, ఈ వెలుగులు ఇలాగే కొనసాగాలని ఉద్ఘాటించారు. అందుబాటులో ఉండే భూమన అభినయ్‌కే ఓట్లు వేద్దాం కార్పొరేటర్ ఎస్ కే బాబు అందుబాటులో ఉండే భూమన అభినయ్ కే మనమంతా ఓట్లు వేసుకుందామని, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, కార్పొరేటర్ ఎస్ కే బాబు కోరారు. అందుబాటులో లేని వ్యక్తులకు, అభివృద్ధి చేయలేని ఇతర పార్టీల వ్యక్తులకు ఓట్లు వేస్తే మనందరికీ ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. తిరుపతిని అభివృద్ధి చేసిన భూమన అభినయ్ కు మద్దతు ఇవ్వాలని కోరారు.

క్షయ వ్యాధి నిర్మూలన చేద్దాం:వైద్యాధికారి

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణ ప్రాంతాల్లో క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని వైద్య అధికారి దివాకర్ పేర్కొన్నారు మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రం నందు ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 24 న ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం, క్షయవ్యాధి (టీబీ) గురించి అవగాహన పెంచడానికి మరియు దానిని తొలగించడానికి మరిన్ని ప్రయత్నాలను సూచించడానికి సందర్భాన్ని ఇస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని మార్చి 24, 1982న ప్రారంభించింది. రెండు వారాలకు మించి జ్వరము దగ్గు, దగ్గుతోపాటు తెమడ పడడం, తెమడ తో పాటు రక్తం జీరలు కనబడడం, బరువు తగ్గి తగ్గడం లాంటి లక్షణాలు ఏమైనా కనబడ్డా వెంటనే సంప్రదించి పరీక్ష చేయించుకొని క్షయ నిర్ధారణ అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలల పాటు ఉచితంగా మందులు ఇవ్వబడును ఈ జబ్బు పూర్తిగా నయం అవుతుంది. ఈ వ్యాధి పట్ల నిర్లక్ష్యం చేస్తే ఊపిరితిత్తులు పాడైపోయి చనిపోయే అవకాశం ఉందన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి క్షయ రహిత దేశముగా మార్చాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం, లు ఎం ఎల్ హెచ్ పి,లు అంగన్వాడి , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

సేవ్ వెంకటగిరి పేరుతో మెట్టుకూరి ర్యాలీ

విశాలాంధ్ర– వెంకటగిరి: సేవ్ వెంకటగిరి పేరుతో ప్రముఖ పారిశ్రామికవేత్త వైసీపీ నాయకుడు వెంకటగిరి పరిశీలకుడు మెట్టుకూరి ధనుంజయ రెడ్డి సోమవారం ఉదయం 9 గంటలకు స్థానిక క్రాస్ రోడ్డు నుంచి ఎస్ ఆర్ గార్డెన్ రామలింగేశ్వర స్వామి గుడి వద్ద ర్యాలీ అనంతరం ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైయస్ఆర్ సీపీ గెలుపుకు యువకులే సైనికులు

పూతలపట్టు నియోజకవర్గ యువజన విభాగం సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి డా.సునీల్ కుమార్జగన్ కు మరో అవకాశం ఇవ్వండి

మరింత మెరుగైన పాలన...మరింత మేలు అందుతుంది - జిల్లా యూత్ అధ్యక్షులు హేమంత్ రెడ్డి

విశాలాంధ్ర–చిత్తూరు: ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగన్ నెరవేర్చి మాటమీద నిలబడిన వ్యక్తిగా పేరొందారని ఎంఎల్ఏ అభ్యర్థి సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం ఐరాలలోని ఓ కళ్యాణ మండపంలో జరిగిన పూతలపట్టు నియోజకవర్గ స్థాయి వైయస్ఆర్ యువజన విభాగం ఆత్మీయ సమావేశంలో బియంఆర్ సంస్థ అధినేత మోహన్ రెడ్డి,జిల్లా యూత్ అధ్యక్షులు హేమంత్ రెడ్డి పాల్గొన్నారు.యువజన నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు గత 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ నెరవేర్చక మాట తప్పిన నాయకుడిగా పేరొందారన్నారు.ఇంటికో ఉద్యోగం ఇస్తామని,నిరుద్యోగ భృతి ఇస్తామని చంద్రబాబు చెప్పి యువతను మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పుడు మళ్లీ అమలు కాని హామీలను ఇస్తూ మళ్లీ ప్రజలను మోసగించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ తదితర ఎన్నో పథకాలు ను పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలోనే సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ, అమ్మఒడి, చేయూత, ఆసరా విద్యాదీవెన, వసతి దీవెన తదితర పథకాలును అమలు చేశారన్నారు. చంద్రబాబు 14ఏళ్ల పాలనలో చెప్పు శాశ్విత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు.జగన్ వైపు ధర్మం, న్యాయం ఉన్నాయని,సీఎం జగన్ కు ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా అర్హులందరికీ సంక్షేమ ,అభివృద్ధి పథకాలు అందుతున్నాయని హేమంత్ రెడ్డి అన్నారు.కులాలు, మతాలు , పార్టీలు, వర్గాలను చూడడం లేదన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో 99 శాతానికి పైగా హామీలను నెరవేర్చి మాటమీద నిలబడే వ్యక్తిగా పేరొందరన్నారు. 2024 ఎన్నికల్లో జగనన్నకు ఓటేస్తే.. ఆ చంద్రముఖి బెడద ఇక మీకు శాశ్వతంగా ఉండదనిచంద్ర గ్రహణాలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కె.మహేంద్ర, జిల్లా కార్యదర్శులు కార్తిక్ రెడ్డి,సతీష్,ప్రశాంత్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సాయి రెడ్డి, మండల అధ్యక్షులు నవీన్ కుమార్, భార్గవ రెడ్డి, జగదీష్, యువ నాయకులు,ఐటీ విభాగం నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీసిటీ పరిశ్రమచే గురుకుల పాఠశాలకు

వంట సామగ్రి వితరణ

విశాలాంధ్ర– సత్యవేడు:శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని ఎన్ ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ పరిశ్రమ, తమ కార్పొరేట్ సామాజిక భాధ్యత చర్యల్లో భాగంగా సత్యవేడులోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ (ప్రభుత్వ గురుకుల పాఠశాల) కు లక్ష రూపాయల విలువ చేసే వంట సామాగ్రిని వితరణ ఇచ్చింది. శనివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సామాగ్రిని స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులకు అందచేశారు.వితరణ పట్ల ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ మరియు శ్రీసిటీ యాజమాన్యానికి పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ పరిశ్రమ అధికారులు మల్లీశ్వరన్, మహేష్, సాయి కృష్ణశ్రీ,లక్ష్మి,శ్రీసిటీ ప్రతినిధులు వై.రమేష్,సురేంద్ర కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని షార్ బస్టాండ్ నందు రవి సన్నరెడ్డి అపార్ట్మెంట్ ఎదురుగ్గా నారాయణా మేన్ వద్ద నూతనంగా జనసేన పార్టీ పట్టణ కార్యాల యము,జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్న కాటయ్యా అధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అధితులుగా జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ , చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పట్టణ అధ్యక్షులుగా నియమించడం చాలా సంతోషంగా ఉందని సూళ్లూరుపేటలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. జరగబోవు ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెలవల విజయశ్రీని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ ,పార్థసారథి , తిరుమురు సుధాకర్ రెడ్డి,అకుతోట రమేష్ కిషోర్ ముని రాజ ,మరియు జనసేన పార్టీ కార్యకర్తలు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లకు మరమ్మతులు చేయండి

విశాలాంధ్ర– సత్యవేడు: తమ గ్రామ వద్ద దెబ్బతిన్న స్పీడ్ బ్రేకర్లకు మరమ్మతు చేసి బాగు చేయాలని సత్యవేడు మండలం పెద్ద ఈటిపాకం పంచాయతీ రాచపాలెం గ్రామస్తులు పలువురు కోరారు.ప్రస్తుతం శ్రీసిటీ ప్రాంతంలో పరిశ్రమలు విస్తరించడంతోపాటు,పీవీ పురం పంచాయతీ సమర్థ కండ్రిక సమీపంలోనే పలు కంకర క్వారీల నుంచి వాహన రాకపోకలు అధికమైందన్నారు.తద్వారా సత్యవేడు టు వరదయ్యపాలెం ప్రధాన రోడ్డు మార్గంలో రాచపాలెం వద్ద గతంలో వేసిన స్పీడ్ బ్రేకర్లు దెబ్బతిన్నట్టు గ్రామస్తులు పలువురు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రాచపాలెం గ్రామం నుంచి పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే రోడ్డును దాటుకొని వెళ్లే పరిస్థితి ఉందన్నారు.అయితే స్పీడ్ బ్రేకర్లు దెబ్బతిన్న కారణంగా వాహనాలు అతివేగంగా పోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంటున్నట్టు గ్రామస్తులు వాపోయారు.దీంతోపాటు గ్రామస్తులు రోడ్డు దాటాలన్న వాహనాల అతివేగం వల్ల భయాందోళనకు గురవుతున్నట్టు చెప్పారు.గతంలో ఇక్కడ వేసిన స్పీడ్ బ్రేకర్లకు మరమ్మతు చేయించి బాగు చేయాలని ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ అధికారులకు పలు పర్యాయాలు మొరపెట్టుకున్న అధికారుల చెవికి ఎక్కడం లేదన్నారు.అసలు సత్యవేడులో ఆర్ అండ్ బి శాఖ ఉన్నట్టా లేనట్టా అన్నది బోధపడడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై స్పందించి రాచపాలెం గ్రామం వద్ద దెబ్బతిన్న స్పీడ్ బ్రేకర్లకు మరమ్మతులు చేయించడంతోపాటు వాటికి రంగులతో మార్కింగ్ చేయించడానికి చర్యలు తీసుకొని వాహనాల వేగాన్ని నియంత్రించాలని గ్రామస్తులు ఆర్ నటరాజన్,మునిచంద్రయ్య, గజ, పి మణి,రమణయ్య, సుమలత, ప్రియాంక,చెల్లమ్మ కోరారు. లేనిపక్షంలో మరో వారంలో ఈ మార్గంలోని వాహన రాకపోకలను నిలిపివేస్తామన్నారు.

వైఎస్ఆర్ టీయూసీ

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండ్ల రాజేష్ కుమార్

విశాలాంధ్ర – గూడూరు : వైఎస్ఆర్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరుకు చెందిన మండ్ల రాజేష్ కుమార్ నియమితులయ్యారు. ఆదివారం వైసీపీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో రాష్ట్ర వైఎస్ఆర్ టీయూసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పునూరు గౌతంరెడ్డికి సన్మానించారు. అనంతరం రాజేష్ కుమార్ కు నియామక పత్రం అందించారు. వైసీపీ ట్రేడ్ యూనియన్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి

విశాలాంధ్ర -తిరుపతి : ఆదివారం ఉదయం 24వ తేదీన ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా పెంచలకి షోర్ ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీ హరి డాక్టర్ అరుణ సులోచనదేవి గారు, రుయా పల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ సుబ్బారావు గారు,ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖర్ గారు, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు కలిసి వైద్యులు, నర్సింగ్ విద్యార్థులతో ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న వారంతా మనందరి పంతం - టి.బి అంతం అని, టి.బి అంటే భయం వద్దు- చికిత్సే ముద్దు అని, టి.బి ఓడిపోతుంది-దేశం గెలుస్తుందని నినదించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీ హరి డాక్టర్ అరుణ సులోచన క్షయ రోగులకు పోషకాహారపు కిట్లను గౌరవ పెంచలకిషోర్ చేతుల మీదుగా అందించారు. రుయా సూపరింటెండెంట్ డా. రవిప్రభు గారు,ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ సుబ్బారావు, ఎస్వీఎం. డిపార్ట్మెంట్ వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. తర్వాత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరి సమక్షంలో జిల్లా క్షయ నివారణ అధికారిణి డాక్టర్ అరుణ సులోచన గారు, డా. రాజా క్షయ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరీక్షలు,చికిత్స, గురించి వైద్యులు,నర్సింగ్ విద్యార్థులు మరియు పారామెడికల్ సిబ్బందికి క్షయ వ్యాధి పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా జాతీయ క్షయవ్యాధి దినోత్సవం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: జాతీయ క్షయ దినోత్సవం మండలంలోని వైద్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఆదివారం సిహెచ్ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరు పిహెచ్సి వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని మందులు ఉచితంగా పంపిణీ చేస్తారని అలాగే పౌష్టికాహారం కోసం ప్రతి నెల 500 నగదు ప్రభుత్వ ఇస్తున్నట్లు తెలిపారు క్షయ వ్యాధి ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులు తప్పనిసరిగా వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ధర్మేంద్ర, షీలా, కదిరివన్, ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

థామస్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా థామస్ ఆధ్వర్యంలో గంటావారి పల్లికి చెందిన వైకాపా నాయకులు,కార్యకర్తలు భారీగా ఆదివారం టిడిపి కండువాలు కప్పుకున్నారు.ప్రధానంగా స్థానిక సర్పంచ్ శ్రీనాధ్ రెడ్డి,యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి చొరవతో ఆ గ్రామస్తులు సుమారు 100మంది టిడిపి లో చేరారు.ఈ సందర్భంగా శ్రీనాధ్ రెడ్డి మాట్లాడుతూ.. గత 5 సంవత్సరాలు గా అధికార పార్టీ లో సర్పంచ్ గా ఉండి కూడా పంచాయితీ అభివృద్ధి కి ఎవరు సహకరించలేదన్నారు.డిప్యూటీ సిఎం నారాయణ స్వామి ని కలసి సమస్యలు చెప్పుకోవాలని వెళ్లినా వారి పీ ఏ బయట నుంచే పంపేసారని అన్నారు.వైకాపా లో తమ పరిస్థితి ఎప్పటికప్పుడు తమ ప్రజలకు విన్నవించానని అందరి సలహాలు,సూచనల మేరకు టిడిపిలో చేరామని చెప్పారు.ఈ క్రమంలో వైకాపా యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి రెడ్ల వ్యతిరేకి అని,ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు.ఈక్రమంలో నే పక్క మండలాల్లో తీవ్ర వ్యతిరేకత లు వచ్చిన విషయం అందరికి తెలిసిందే అన్నారు.స్థానిక వైకాపా నేతలు తన సొంత ప్రయోజనాల కోసం అధికారం అడ్డుపెట్టుకుని స్థానికులు కొందరిని ఇబ్బందులకు గురిచేసారని అన్నారు.ఈ నేపధ్యంలో నే ఇంత భారీగా టిడిపిలో చేరారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు, జనసేన నియోజకవర్గ ఇంచార్జి పొన్నా యుగుందర్,మండల అధ్యక్షుడు లోకనాధ రెడ్డి.నియోజకవర్గ యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్,మాజీ జిల్లా కార్యదర్శి మోహన్ మురళి,గాలి బాబు నాయుడు,దాసరి సాధికారిక సమితి జిల్లా అధ్యక్షుడు కోలా జయచంద్ర,బట్టే చాణిక్య ప్రతాప్,చెంగల్రాయ్ రెడ్డి,రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

సత్యనారాయణ స్వామివ్రతం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : గోవర్ధనపురం లోని లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాల్గున పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతంను వైభవంగా నిర్వహించడం జరిగింది. లోకా ఫౌండేషన్ ఆధ్యాత్మిక విభాగం కో ఆర్డినేటర్ బొప్పన రమేష్ పర్యవేక్షణలో చేపట్టిన ఈ సత్యనారాయణ వ్రతంలో స్వామి వారి భక్తులు,భక్తి శ్రద్ధలతో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.జ్యోతి ప్రజ్వలన,గణపతి పూజ,లక్ష్మి పూజ, పంచ లోహ పాలికలు, నవగ్రహ పూజ, అష్ట దిక్పాలకులు,రమాదేవి సమేత సత్యనారాయణ స్వామికి సహస్ర నామ పూజలు నిర్వహించారు.ధూప,దీప నైవేద్యం సమర్పించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రత పూజ కథలను భక్తులను వినిపించి,వివరించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో లోకా ఫౌండేషన్ ప్రతినిధులు లోకేష్ జి,లక్ష్మిజి,భాస్కర్ రెడ్డి,పృథ్వి రవి,గుత్తి త్యాగరాజు,బాలకృష్ణ,లోకా ఫౌండేషన్ సిబ్బంది, తదితరులు భక్తులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

భూమన కరుణాకర రెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -తిరుపతి : ఎన్నికల ప్రచార టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అధ్వర్యంలో ఆదివారం ఉదయం 15,18 డివిజన్ల పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రా రెడ్డి, డైరెక్టర్ అనిల్ రాయల్, తాళ్లపాక పెద్దగంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సద్దా బాబు యాదవ్,లీగల్ సెల్ నాయకులు నరహరి రెడ్డి, విజయ్ కుమార్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పుల్లయ్య, గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ నైనారు మధుబాల, నగర పాలక సంస్థ వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లుశాలిని, శిద్ధా శేఖర్ రెడ్డి, సంధ్య, రామస్వామి వెంకటేశ్వర్లు, ముని రామిరెడ్డి, నరసింహ, దూది కుమారి, కో ఆప్షన్ సభ్యులు ఎం వెంకట రెడ్డి, శ్రీదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు ఆనంద రెడ్డి, తూకివాకం మహి, వంశీ, నీలం బాలాజీ, ఉదయగిరి రమేష్, శరత్, చంద్రా రెడ్డి, కొల్లి రఘురామి రెడ్డి, శరత్ ,రమేష్ నాయుడు,రఫి, సత్య, జనార్దన్ రెడ్డి, బొమ్మగుంట రవి, తిమ్మారెడ్డి, నరసింహా రెడ్డి, మబ్బు నాధముని రెడ్డి, ప్రసాద్ రాజు, జీవరత్నం ముదిరాజ్, మాకం చంద్ర, బ్రహ్మానంద రెడ్డి, మల్లం రవికుమార్ రెడ్డి, అనిల్, కొండ మునిరెడ్డి, చిన్న ముని, శరత్ యాదవ్, బొగ్గుల వెంకటేష్, సాయి కుమారి, చిమటా రమేష్ , పునీత,పుష్ప యాదవ్, లక్ష్మీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి నగర టిడిపి మైనార్టీ అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ మన్నూరు సుగుణమ్మ నివాసం వద్ద నందు తిరుపతి నగర మైనార్టీ అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ గారు, ప్రధాన కార్యదర్శిగా మునాఫ్ గారిని నియమించడం జరిగింది. వారితోపాటు వారి కమిటీ కార్యవర్గ సభ్యులకు కూడా నియామకపత్రాలు ఇవ్వడం జరిగింది. తిరుపతి నగర యువత భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తిరుపతి నగరపార్టీ అధ్యక్షులు చినబాబు, కార్పొరేటర్ఆర్. సి. మునికృష్ణ, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, దంపూరి భాస్కర్ యాదవ్, మరియు యువత పాల్గొన్నారు.

ఉత్తర సేవ అవార్డుకు ఎంపిక

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా క్షయ నిర్మూలన కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను బైరెడ్డిపల్లి డాక్టర్ విజయ చందర్‌కు జిల్లా క్షయ,కుష్ఠు, లెప్రసీ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ నుండి ప్రశంస పత్రము ఇవ్వడం జరిగినది బైరెడ్డిపల్లి పీహెచ్సీ సిబ్బంది హర్షం వ్యక్తం చేసినారు సిబ్బంది అందరూ కష్టపడి టీం వర్క్ చేసినందుకు డాక్టర్ గారు అభినందనలు తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి టీడీపీకి రెండు కళ్లు : బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: సంక్షేమం, అభివృద్ధి అనేవి తెలుగుదేశం పార్టీకి రెండు కళ్లలాంటివని ఆ పార్టీ మహిళా నేత బొజ్జల రిషితారెడ్డి చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం తొట్టంబేడు మండలం కొత్తకండ్రిగలో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమస్యలు పోవాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. తన భర్త బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి గెలిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తారన్నారు. ఇక టీడీపీ, జనసేన, బీజేపీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ప్రతి నెలా రూ.3వేలు... బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు, రైతులకు ఏడాదికి రూ.20వేలు ప్రతి ఇంటికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రతి మహిళకు నెలకు రూ.1,500 మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. అందుకే ఓటర్లు ఆలోచించి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓటు వేయాలని బొజ్జల రిషితారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు, క్లస్టర్ ఇన్ ఛార్జి గాలి చలపతినాయుడు, మునిరాజా నాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, జడ్పీటీసీ అర్చనదేవి, తిరుమలయ్య, ప్రవీణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బాలాజీ రెడ్డి, మంగారెడ్డి, ప్రసాద్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ప్రతాప్, వాసు, పురుషోత్తం, చిరంజీవి, రూపేష్, రాజీ తదితరులు పాల్గొన్నారు.

జూన్ నెల రూ.300 ప్రత్యేక దర్శన టికెట్ల కోటా రేపు (25న) విడుదల

విశాలాంధ్ర -తిరుపతి : తిరుమల శ్రీవారి దర్శనానికి సంబం ధించి జూన్ నెల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను టీటీడీ ఈనెల 25వ తేదీన విడుదల చేయనుంది. ఉదయం 10 గంటలకు టీటీడీ అధికారిక వెబ్సైట్లో ఈ కోటాను విడుదల చేయనున్నారు. మార్చి 25న మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలోని గదుల కోటాను విడుదల చేస్తారు. 27న ఉదయం 11 గంటలకు తిరుమల, తిరుపతిలోని శ్రీవారి సేవా కోటాను, అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ కోటాను, ఒంటి గంటకు పరకామణి సేవ కోటాను ఆన్లైన్లో అందుబాటులో ఉంచుతారు.

చంద్రబాబు సమక్షంలో వైసీపీ నాయకులు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - కార్వేటినగరం : జాతీయ టిడిపి పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో విజయవాడలో గంగాధర నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి ఎస్ థామస్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వ రరాజు, ఆధ్వర్యంలో టీ కే యం పేట వైసిపి మాజీ సర్పంచ్ గోవిందస్వామి, వైసిపి యువ నాయకుడు మహేష్, వారితో మరో ముగ్గురు యువకులు వైసీపీ నుండి టిడిపిలో కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, 20 24 లో జరిగే ఎన్నికలలో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారనిపేర్కొన్నారు. అలాగే జీడి నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ విజయానికి తాము నిరంతరం కృషి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో జీడి నెల్లూరు బిసి సెల్ అధ్యక్షులు రవి యాదవ్, జీడి నెల్లూరు జనసేన ఇన్చార్జి పొన్న యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

టిట్కో నివాసుల దాహం తీర్చిన జగనన్న సేవాసమితి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ సమీపంలో ఉన్న టిట్కో వసతి గృహాలలో నిత్యం తాగునీటి సమస్యతో అల్లాడుతున్న ప్రజలకు ఆదివారం జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఊటుకూరు మహేందర్ రెడ్డి, గూడూరు జడ్పీటీసీ ఊటుకూరు యామిని ఆదేశాల మేరకు సమితి సభ్యులు తాగునీటి వాటర్ ట్యాంకులతో మంచినీరు సరఫరా చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ తాగునీటికి అంతరాయం ఏర్పడి వారం రోజులుగా టిట్కో గృహాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో పురపాలక సంఘం అధికారులు పట్టణంలోని పలు ప్రాంతాలలో నీటి ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేస్తున్నారే కానీ టిట్కో గృహాల వైపు చూడకపోవడం దారుణమన్నారు. జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సేవా సమితి ఆధ్వర్యంలో వారికి తాము అండగా ఉంటూ తాగునీటి సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగనన్న సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న సంగీత అకాడమి బృందం

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలంలోని దిగువపల్లి గ్రామపంచాయతీలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానాన్ని హైదరాబాద్ కీర్తన సంగీత అకాడమి వారు దర్శించుకున్నారు.ఈ అకాడమీ పర్యవేక్షకులు వేదగిరి సుహాసిని బృదం వారు బోయకొండ గంగమ్మ కీర్తనలను ఆలపించారు. వారు అమ్మవారి దర్శనానికి వచ్చిన సందర్బంగా ఆలయ దర్మకర్తలి మండలి చైర్మన్ నాగరాజ రెడ్డి ,కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి ,వారిని సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్మకర్తల మండలి సభ్యులు భారతి ,అర్చకులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుంబురు తీర్థానికి పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర - తిరుపతి : తుంబురు తీర్థముక్కోటికి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.ఆది, సోమవారం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి సంధ్భంగా విశేష సంఖ్యలో భక్తులు శేషాచల అడవుల్లోని తుంబూరు తీర్థ ముక్కోటికి తరలి వస్తున్నారు.ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు భక్తులను అనుమతించారు. శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు అన్నప్రసాదం, త్రాగునీరు, మజ్జిగ పంపిణీకి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. వైద్య బృందాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్‌లు అత్యవసర సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంచారు. భక్తుల భద్రత కొరకు టీటీడీ భద్రత, పోలీస్, ఆటవి సిబ్బంది సేవలందిస్తున్నారు.భక్తులను సోమవారం ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే తుంబురు తీర్థంకు అనుమతిస్తారు.కాగా, ఆదివారం భక్తుల సౌకర్యార్థం టీటీడీ చేసిన ఏర్పాట్లను విజిఓ నందకిషోర్, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, వైద్య అధికారి డాక్టర్ కుసుమకుమారి, అన్నప్రసాదం ప్రత్యేకాధికారి జిఎల్ఎన్.శాస్త్రి తదితరులు పర్యవేక్షించారు.

అభివృద్ధి చూశారు.. వైసీపీ వైపు అడుగులేస్తున్నారు

నగరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి 400 మంది చేరిక!

పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన మంత్రి ఆర్.కె.రోజా!

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా అందుతున్న సంక్షేమం పలువురిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీవైపుకు అడుగులు వేయిస్తోంది మంచిపనులు చేసేవారికి ప్రజాబలం ఎప్పుడూ ఉంటుందని నిరూపణ అవుతోంది ఒక వార్డు నుంచి 400 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఇందుకు తార్కాణంగా నిలుస్తోంది ఆదివారం టీఆర్ కండ్రిగకు చెందిన మాజీ కౌన్సిలర్ వెంకటేశ్, సాయి, వినోద్ అనంతప్పనాయుడు కండ్రిగకు చెందిన హరి, గోవిందస్వామి, సురేష్, చంద్ర, బుగ్గకండ్రిగకు చెందిన శివ, దుర్గాప్రసాద్, రవి, మేఘనాదం, మణి, భాస్కర్, జగన్నాథంల సమక్షంలో సుమారు 400 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు మంత్రి నివాస కార్యాలయం వద్దకు విచ్చేసిన వీరిని మంత్రి ఆర్.కె.రోజా పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో గ్రామంలో ఏర్పడిన అంతర్గత వ్యవహారాల వల్ల పార్టీని వదలిపెట్టినా తటస్థంగా ఉంటూ వచ్చామన్నారు ప్రస్తుతం మావార్డులో అభివృద్ధి పనులు బాగా జరుగుతోందని ముఖ్యంగా మావార్డు ప్రజల ఆరాధ్యదైవమైన నేత్రప్రదాయణి దేశమ్మ దేవత ఆలయాన్ని మంత్రి రూ.3 కోట్లు వెచ్చించి పునర్మించి అన్ని వసతులు కల్పించి ఆలయ ప్రతిష్ఠను ఇనుమడింపజేశారన్నారు వార్డులోని సచివాలయం వద్దే మాపనులన్నీ జరిగిపోతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమం అందుతోందన్నారు ఇవి మా అందరినీ కదిలించిందని అభివృద్ధి చేస్తున్న పార్టీ వైపు అడుగులు వేసేలా చేసిందని అన్నారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి చేసేవారిని ప్రోత్సహిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని గ్రహించి పార్టీలో చేరినవారినిఅభినందిస్తున్నానన్నారు. పార్టీ గెలుపుకోసం, జగనన్నను ముఖ్యమంత్రిని చేయడం కోసం అందరం కలిసి పోరాడుదామన్నారు ప్రజలకోసం పనిచేసే వారిని తానెప్పుడూ ప్రోత్సహిస్తానని, మంచికోసం మద్దతుగా నిలిచిన నేతలందరికీ సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, దేశమ్మ దేవాలయ చైర్మన్ వేణుబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీడీ భాస్కర్, శశికుమార్, ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర -వెంకటగిరి : నాగేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 27వ తారీఖున రామ్ చరణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి యువత ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారు బ్లడ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కురుకొండ రామకృష్ణ, బిజెపి తరఫున సదలవాడ సుచరిత్ర, కావలి జనసేన పార్టీ ఇంచార్జి అలహరి సుధాకర్, జిల్లా జనసేన పార్టీ వీర మహిళ అధ్యక్షురాలు నాగరత్నమ్మ యాదవ్ స్థానిక జనసేన నాయకులు, చిరంజీవి యువత తెలుగుదేశం నాయకులు బిజెపి నాయకులు అందరూ హాజరై పై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

విజయవాడ టిడిపి వర్క్ షాప్‌లో టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : వనం మండలం శనివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వర్క్ షాప్‌లో సత్తి వేడు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు రాష్ట్ర అధ్యక్షులు కిం జరపు అచ్చమనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ లో ప్రధానంగా ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలు ఎన్నికల ప్రచారం ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు ఎలా తీసుకువెళ్లాలన్న అంశాలపై వివరించారు. అలాగే టిడిపి మేనిఫెస్టోని ప్రజల్లోకి ఎలా తీసు^కెళ్లాలన్న వాటిపై దిశ నిర్దేశం చేశారు.

వైసీపీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సిద్ధం :ఎంఆర్‌సీ రెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : వైసీపీని రెండోసారి అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ గూడూరు నియోజకవర్గ పరిశీలకులు ఎంఆర్సీ. రెడ్డి అన్నారు. ఆదివారం గూడూరు సనత్ నగర్లో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ నివాసంలో గూడూరు రూరల్ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ఎక్కడికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మేరిగ మురళీధర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వం వందల హామీలిచ్చి ఐదారు హామీలనే నెరవేర్చారన్నారు. కానీ జగనన్న మేనిఫెస్టోను వందశాతం అమలు చేశారన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వం కేవలం సంక్షేమ కార్యక్రమాలే చేపడుతోందని ప్రశ్నిస్తున్నారని, సంక్షేమంతోనే ప్రతి కుటుంబం అభివృద్ధి చెందిందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఎన్నికల అనంతరం గూడూరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి ఎంపీ కోటా నిధులు కేటాయిస్తామన్నారు. వైసీపీ సీనియర్ నాయకులు యద్దల నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ గూడూరు మండలంలో పదివేల ఓట్ల మెజారిటీ ఇస్తామన్నారు. అనంతరం యద్దల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 150 మంది యువత వైసీపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ, జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, బాబురెడ్డి, సునీల్ రెడ్డి, సతీష్ రెడ్డి, పూర్ణ చంద్ర, కొట్టు అశోక్, హాషిం, జలీల్, శశి, మండల వైసీపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదు:డిఎం అండ్ హెచ్‌వో

విశాలాంధ్ర -చిత్తూరు: క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ప్రభావతి దేవి తెలిపారు. ఆదివారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం యొక్క నినాదం వ్యాధిని అంతం చేయవచ్చును అనే నినాదంతో ప్రజల ముందుకు వెళ్లడం జరుగుతుంది. డాక్టర్ ప్రభావతి దేవి మాట్లాడుతూ టీబీ జబ్బు 'మైకో బ్యాక్టీరియం ట్యూబర్కులే అనే బ్యాక్టీరియా' ద్వారా వచ్చునని , జబ్బు ఉన్న వ్యక్తి తుమ్మినప్పుడు తుంపర్లు ఆరోగ్యవంతులు పీల్చినప్పుడు వ్యాప్తి చెందుతుంది . క్రమం తప్పక డాక్టర్ సూచన మేరకు పూర్తి కాలం మందులు 6 నెలలు వాడినచో జబ్బు నయమగు డిఒటిఎస్ ఎస్ మందులు ఉచితంగా లభించును. క్షయ వ్యాధిగ్రస్తులకు మందులు వాడుతున్న రోజులు 500 రూపాయలు డిబిటి ద్వారా వారి బ్యాంకు అకౌంట్ కి పౌష్టికాహార నిమిత్తమై ఇవ్వబడును. మందులు వాడినచో ప్రాణాపాయం నుంచి విముక్తి కలగని తెలిపారు .టిబి అంతం ప్రతి ఒక్కరి బాధ్యత, టిబి లేని సమాజ స్థాపన ధ్యేయం అని తెలిపారు . త్వరలో పెద్దలకు నిర్ణయించిన వారికి కూడా టి.బి రాకుండా బి.సి.జి టీకాల కార్యక్రమం రాబోవుచున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి నివారణ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ రవి రాజు, డాక్టర్ శిరీష, డాక్టర్ సాయి షర్మిల, గుణశేఖర్ ,జార్జ్ తదితర అధికారులు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

డిఎస్సీ వాయిదా వేయాలి :ఎస్టీయూ

విశాలాంధ్ర -తిరుపతి : సాధారణ ఎన్నికలు 2024 ను దృష్టిలో ఉంచుకుని పాఠశాల విద్యాశాఖ ఈ నెల 20 వ తేది నుండి నిర్వహించ తలపెట్టిన డిఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని మరియు తెలంగాణలో వలె మెగా డిఎస్సీ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ తిరుపతి జిల్లా శాఖ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్టీయూ భవన్, బైరాగిపట్టెడ ,తిరుపతి నందు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి జగన్నాథం మాట్లాడుతూ డిఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఇంత వరకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు విడుదల చేయలేదని ,పరీక్షా కేంద్రాల ఎంపికకు ఐచ్చికాల నమోదుకు వెబ్ సైట్ లో అవకాశం కల్పించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖపాఠశాల విద్యాశాఖ దృష్టికి ,కేంద్ర,రాష్ట్ర ఎన్నికల కమీషన్ ల దృష్టికితీసుకు వెళ్లాలని ఎస్టీయూ తిరుపతి జిల్లా శాఖ పక్షాన మెమొరాండం ను రాష్ట్రఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వర రావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో..రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శికందిపాటి ధనంజయ నాయుడు,జిల్లా ఆర్థిక కార్యదర్శి కటారి మోహన్,జిల్లా అదనపు ప్రధానకార్యదర్శి దేవేంద్ర పెరిమిడి , తిరుపతి డివిజన్ కన్వీనర్ వాసు,రాష్ట్ర కౌన్సిలర్ రామాంజనేయులు, చంద్రగిరి డివిజన్ కన్వీనర్ మంచినీళ్ల వెంకటరమణ, మహిళా కన్వీనర్లు రేణుకా దేవి,.దాక్షాయణి, జిల్లా నాయకులు ఢిల్లీ ప్రసాద్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలలో వ్యక్తిగత దూషణలు తగవు

విశాలాంధ్ర-కోట: రాజకీయాలలో హుందా తనం ఉండాలే కాని వ్యక్తిగత విమర్శలు ఉండకూడదని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి ఆయన సోదరుడు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి హితవు పలికారు.కోవూరునియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కోటలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులు చేస్తున్న పేదలకు అందజేస్తున్న సేవలపై నాడు పొగిడిన నీవు అదే నోటితో అసభ్యకరంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమో నీవిజ్ఞతకే వదిలేస్తున్నాఅన్నారు.నీమాట తీరు కారణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పది అసెంబ్లీ సీట్లు కోల్పోయే అవకాశం తప్పదన్నారు.ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని నల్లపరెడ్డి పెద్దలు శ్రీనివాసులు రెడ్డి.గోపాల్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి తరహా రాజకీయాలు చేయాలని పేర్కొన్నారు.

అర్హత లేని వారు హెల్త్ ఆఫీసరా?

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చితూరు నగరపాలక సంస్థలో హెల్త్ ఆఫీసర్ అధికారి లేకపోవడంతో ప్రభుత్వం సంబంధిత అధికారులు అర్హత లేని వారిని చిత్తూరు నగర పాలక సంస్థకు హెల్త్ ఆఫీసర్ గా నియమించడం శోచనీయమని చిత్తూరు జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు ఆరోపించారు. హెల్త్ ఆఫీసర్‌గా నియమించాలన్న మన జిల్లాలో అర్హత కలిగిన అధికారులు లేరా అని సూటిగా ప్రశ్నించారు మున్సిపాలిటీలకు మున్సిపల్ కార్పొరేషన్ లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం హెల్త్ ఆఫీసర్ నియమించాలన్న కొన్ని నిబంధనలు ఉన్నాయని ఆ నిబంధనలు తుంగలో తొక్కి అర్హత లేని వారిని హెల్త్ ఆఫీసర్‌గా నియమించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులని ప్రశ్నించారు అర్హత లేని హెల్త్ ఆఫీసర్ నియమించడం వల్ల నగరపాలక సంస్థకు నష్టం జరిగే అవకాశం కూడా ఉందన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని అన్ని విధాల అర్హత కలిగిన శాశ్వత హెల్త్ ఆఫీసర్‌ను చిత్తూరు నగరపాలక సంస్థకు నియమించాలని విజ్ఞప్తి చేశారు.

30న చంద్రబాబు శ్రీకాళహస్తికి రాక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 30వ తేదీ శనివారం శ్రీకాళహస్తికి రానున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు శ్రీకాళహస్తిలో రోడ్‌షో నిర్వహించనున్నారు. సాధారణంగా రోడ్ షో శ్రీకాళహస్తి పట్టణంలోని భేరివారి మండపం వద్ద నిర్వహిస్తారు. శ్రీకాళహస్తిలో రోడ్‌షో ఎక్కడ నిర్వహించాలనే అంశంపై టీడీపీ శ్రేణులు ఇంకా నిర్ణయం తీసుకోలేదు. చంద్రబాబునాయుడు రోడ్ షో పురస్కరించుకుని భారీ జన సమీకరణ చేయడానికి టీడీపీ శ్రేణులు సన్నాహాలు చేస్తున్నారు.

మహిళలు చట్టాల పైన అవగాహన పెంచుకోవాలి

మహిళ సీనియర్ అడ్వకేట్ నలిని పిలుపు

విశాలాంధ్ర- చిత్తూరు: మహిళలు తమకు నిర్దేశించిన చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మహిళ సీనియర్ అడ్వకేట్ నలిని పేర్కొన్నారు.ఏపీ మహిళ సమాఖ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు చిత్తూరు నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రెవెన్యూ భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు బి .కుమారి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అడ్వకేట్ నలిని మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోవాలని, ఆడ ,మగ తేడా లేకుండా అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒక మూల ప్రాంతం నుండి వయసుతో నిమిత్తం లేకుండా చిన్నారి నుండి 60 సంవ వయసు కలిగిన మహిళలపై ,వేధింపులు,అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఇలాంటి సంఘటనలపై ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ కార్యకర్తలు అగ్రభాగాన ఉంటూ సమస్యల పరిష్కారం కోసం నడుము బిగించాలన్నారు మహిళలు అనుకుంటే ఏ సమస్యనైనా పరిష్కరించడానికి సిద్ధపడతారని అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా మండలి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పైన చట్టపరంగా నా చేతనైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు ఎస్ జయలక్ష్మి, నగర అధ్యక్షురాలు బి కుమారి ,కార్యదర్శి కే రమాదేవి మహిళా సమాఖ్య నాయకులు కవిత, లతా రెడ్డి వివిధ కాలనీల నాయకులు చిట్టెమ్మ, జమున, సుగుణ, సుజాత, మైథిలి, సుకన్య,రాజరాజేశ్వరి, అరుణ, లత తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సంజీవయ్య

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: రంజాన్ మాసాలు ఉపవాసాలు పురస్కరించుకుని జమియా మసీద్ నందు ఇఫ్తార్ విందులో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యేను మత పెద్దలు గౌరవంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరులకు డిప్యూటీ సీఎం ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఏకాక సీఎం జగనన్న అన్నారు. నారాయణ పై ఒక సామాన్య ముస్లిం సోదరుడు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని తలంపుతో అతనికి ఎమ్మెల్యే సీటు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అందరికీ ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హుస్సేన్ భాయ్ మాట్లాడుతూ కొంతమంది పార్టీ వీడి వెళ్లారని రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓట్లను సంజీవయ్యకు వేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని%శీశీ% తెలిపారు. జగన్మోహన్ రెడ్డి నెల్లూరులో ఒక సామాన్య ముస్లింకి ఎమ్మెల్యే సీటు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అల్లూరి అనిల్ రెడ్డి, వార్డు సభ్యురాలు విజయలక్ష్మి, గౌస్ బాషా, మాలిక్ భాష, తుపాకుల ప్రసాదు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్వో

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని కాన్నికాపురం పోలింగ్ కేంద్రాన్ని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటశివ ఆదివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రం లో అన్ని సౌకర్యాలు పై ఆరా తీశారు.నెట్వర్క్ సమస్య ఉందని గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎన్నికల నిబంధనలు పాటించాలని,దీంతో పాటు పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయంత్ కుమార్,గ్రామ రెవెన్యూ అధికారి సాంబశివ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి బాబు,వీఆర్‌వి ప్రేమ పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో సీఆర్పీఎఫ్ సిబ్బంది కవాతు

విశాలాంధ్ర - చిత్తూరు : రానున్న ఎన్నికల సమయంలో సమస్యాత్మకంగా గుర్తించిన గ్రామాల్లో ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రాయకుప్పం మండల పరిధిలోని మిట్టపల్లి చెల్దిగానిపల్లి రాజుపేట తదితర గ్రామాల లో సుమారు 80 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది ద్వారా కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ ఐ శివకుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాల్లో కవాతు నిర్వహించి ఓటర్లకు తమ ఓటుహక్కు ప్రశాంత వాతావరణం లో నిర్భయంగా వినియోగించుకోనేందుకు మేమున్నాం అంటూ భరోసా కల్పిస్తున్నామన్నారు అదేవిధంగా ఎన్నికల సమయంలో ఎవరైనా ఆటంకం కలగజేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

బీజేపీలో చేరిన గూడూరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ బీజేపీలో చేరారు. శనివారం ఢిల్లీలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాగూర్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. ఈయనకు తిరుపతి ఎంపీ టికెట్ కేటాయిస్తారని సమాచారం. 2014 - 19లో ఆయన తిరుపతి ఎంపీగా పనిచేశారు. ప్రస్తుతం వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. బీజేపీ తరపున తిరుపతి ఎంపీ అభ్యర్థి బరిలో దిగనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆయన ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోదీ తిరుపతిని కేంద్ర నిధులతో వంద రెట్లు అభివృద్ధి చేశారన్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, జాతీయ రహదారుల అభివృద్ధి మోదీజీతోనే సాధ్యమైందన్నారు. అందువలనే బీజేపీలో చేరానన్నారు. ఎంపీగా తిరుపతి ప్రజలకు సేవ చేసుకునే అవకాశం లభించనున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.